GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 14-11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## రైతులకు మేలు జరిగేవిధంగా ధాన్యం కొనుగోలు చేయాలి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.మునుగోడులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు పరిశీలించారు. 17 శాతం తేమతో, తాలు ,తరుగు లేకుండా. నాణ్యత ప్రమాణలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, జాప్యం చేయొద్దని, వర్షం కూడా లేనందున తేమ ను పరిశీలించి రైతులకు మేలు జరిగే విధంగా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. పిపిసి సెంటర్లో రైతులతో మాట్లాడారు.ఇబ్బందులు ఉన్నాయా అనీ అడిగి తెలుసుకున్నారు .రైతులు ధాన్యం కొనుగోలు విషయంలో ఏ ఇబ్బంది లేవని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపికృష్ణ , జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, జిల్లా సహకార అధికారి పత్య నాయక్, ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ నరేష్, సెక్రెటరీ సుఖేందర్, తదితరులు, ఉన్నారు.



## గ్రామీణ ప్రాంత క్రికెటర్లను ప్రోత్సహించడమే టీసిఏ ప్రధాన లక్ష్యం

- తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ గోల్డ్ కప్ టోర్నమెంట్
- టి సి ఏ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ప్రదీప్ కుమార్ వీరేష్ గౌడ్
- గోల్డ్ కప్ జోనల్ టీం సెలక్షన్ కు షెడ్యూల్ ప్రకటించిన డాక్టర్ ప్రదీప్ కుమార్
- హెచ్సీఏ అక్రమాల పరంపరను విమర్శించిన టి సి ఏ ఖమ్మం జిల్లా బాధ్యులు
- ఐదు జోన్ల నుండి 30 జట్ల ఎంపికకు రంగం సిద్ధం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన టిసిఏ బాధ్యులు

2లో





## గోదాంలో గోల్‌మాల్...!

- చిట్యాల గోదాంలో నాసిరకం బియ్యం నిల్వ చేసేందుకు ప్లాన్
- మిల్లర్స్ తో గోదాం సిబ్బంది కుమ్మక్కు
- ఓ మిల్లర్ గోదాంలో ఒక ఏసీకే నాసిరకం బియ్యం నిల్వ చేసినట్లు వార్తలు
- అక్రమాలపై ఓ అధికారి ఉన్నతాధికారులకు ఫిర్యాదు
- ఉన్నతాధికారుల దాడులతో వెలుగులోకి నయా బాగోతం
- నెలవారీ లంచాలు తీసుకుంటూ చూసీచూడనట్టు వదిలివేస్తున్నారే ఆరోపణలు
- అక్రమార్కులకే వత్తాసు.. వారికే అండదండలు

8లో

**క్రైమ్ మిర్రర్ వనపర్తి ప్రతినిధి :**

అడ్డదారిలో కోట్లు దండుకోవడానికి రుచి మరిగిన అక్రమార్కులు....నాణ్యత గల బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలిస్తూ... నాసిరకం పీడీఎస్ సన్నబియ్యం గోదాంలో నిల్వ చేసి మరింత పెద్ద మొత్తంలో సంపాదించేందుకు వనపర్తి మండల పరిధిలోని ఓ మిల్లర్ పావులు కదుపుతున్న విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళింది..దీంతో జిల్లా ఉన్నతాధికారి, సివిల్ సప్లై అధికారులు చేసిన దాడుల్లో దాదాపు 540 బస్తాల నాసిరకం సన్నబియ్యం గుర్తించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ వ్యవహారంలో గోదాంలోని సిబ్బంది సదరు



# ఘనంగా శివరాంపల్లి ఎన్‌పిఏ పిఎం శ్రీ కేంద్ర విద్యాలయ వార్షికోత్సవం




**గండిపేట(క్రైం మిర్రర్):** శివరాంపల్లిలోని పిఎం శ్రీ కేంద్ర విద్యాలయం ఎన్‌పిఏ వార్షికోత్సవ వేడుకలు భారీ అట్టహాసంతో, సాంస్కృతిక మహోత్సవ వాతావరణంతో ఘనంగా జరిగాయి. విద్యార్థులు సంవత్సరం పొడవునా సాధన చేసిన తమ ప్రతిభను, కృషిని నిబద్ధతను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎన్‌పిఏ అసోసియేట్ డైరెక్టర్ ఆర్.ఎలాంగో, వర్షా ఉన్నంలు జరైయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాధించిన విద్య, క్రీడా, సాంస్కృతిక రంగాల్లో సాధించిన విజయాలను ప్రిన్సిపల్ డాక్టర్ టి.ఎ.వి.శర్మ అభినందించి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులను తమ లక్ష్యాలను ఎత్తుగా నిర్ణయించుకోవాలని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, మనలోని అంతరాత్మను నమ్మి ముందుకు సాగాలన్నారు. ఆత్మవిశ్వాసమే విజయం వైపు మొదటి అడుగు అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎల్ఏ విభాగ ఇన్‌చార్జీ ప్రీతా శ్రీకుమారి,అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలను తెలుసుకోని అభివృద్ధి పనులు చేపడుతున్నాం



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజల అవసరాలను తెలుసుకోవడంతో పాటు వాటికి శాశ్వత పరిష్కారాలు చూపిస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా ప్రారంభిస్తున్న సీసీ రోడ్డు పనులను జీహెచ్ఎంసీ అధికారులు, పార్టీ నాయకులు, బస్తీ వాసులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో పరిసర ప్రాంతాల్లో సుమారు 25 లక్షల రూపాయల వ్యయంతో కొత్త సీసీ రోడ్డు పనులను ప్రారంభం అవుతున్నాయన్నారు. అదే విధంగా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమసియలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకోని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, డివిజన్ అధ్యక్షుడు పాండుయాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, తలారి చిన్న, బబ్లూ, సి.హెచ్.ప్రభుదాస్, రామరావు, ఆదిముల శేకర్, మధుసూధన్‌రెడ్డి, జి.శేఖర్, బాబురావు, ఎల్.వి.రెడ్డి, శ్రీనివాస్, భానురెడ్డి, దినకర్, పాండురంగారెడ్డి, జీహెచ్ఎంసీ ఎస్ఎఫ్ఏ జవాన్ శేఖర్, సిబ్బంది, బస్తీ వాసులు పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిధి ద్వారా నిరుపేద కటుంబానికి ఐదు లక్షల ఎల్‌వోసీ అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**గండిపేట(క్రైం మిర్రర్):** సీఎం సహాయ నిధి ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తన్వి చెవి బాధతో బాధపడుతుంది. ఆమె చికిత్సకు ఏడు లక్షల రూపాయలు అవుతాయని ఆసుపత్రి వర్గాలు చెప్పడంతో చికిత్స చేసేందుకు డబ్బులు లేవని ఆదుకోవాలని దాతలను కోరారు. విషయాన్ని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి చేతుల మీదుగా తన్వి మెడికల్ రిపోర్టులు, ఆర్థిక పరిస్థితి తదితర సమస్యను తీసుకువెళ్లారు. తన్వి అనేక సంవత్సరాలుగా చెవి బాధతో బాధపడుతున్నారని ఒక మిడిల్‌క్లాస్ కుటుంబ సభ్యుడు తన చెవికి ఆపరేషన్ చేయించుకోవడం కష్టం అవుతుండడంతో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌చోరవతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఐదు లక్షల రూపాయల ఎల్‌వోసీని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా తన్వి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌తో పాటు కృష్ణారెడ్డికి ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కోటవేణుగౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ సాగర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వంశీముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.




## సంక్షేమం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : నవారు మల్లారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ మల్ రెడ్డి రాంరెడ్డి నగర్ కాలనీ రోడ్ నంబర్ 2లో 14 లక్షల రూపాయల జనరల్ ఫండ్స్ తో ప్రారంభం అయిన సీసీ రోడ్ నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలసి పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న విషయం ఈ సందర్భంగా గుర్తు చేస్తు, గత బిఆర్ఎస్ పాలనలో బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత పాలకులు అభివృద్ధిని పట్టించుకోకపోవటంతో వివిధ డివిజన్లలోని ప్రజలు తీవ్రంగా ఇక్కట్ల పాలైన విషయం దృష్టిలో పెట్టుకొని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా అపరిష్కృతంగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు, కాలనీలలో అంతర్గత రోడ్లు, మెయిన్ రోడ్ల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, సీసీ రోడ్ నిర్మాణం కొరకు 14లక్షల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, మహేశ్వరం ఇంచార్జ్ కేఎల్ఆర్, పారిజాత నరసింహ్మారెడ్డి, మున్సిపల్ కమీషనర్ సరస్వతి, డీఈ, ఏఈ లకు కాలనీ వాసుల తరపున మల్లారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్నాధం, యాదగిరి, పోతులూరి చారి, మనోహర్ రెడ్డి, వెంకట రమణ, బాషా వెంకటేశ్వర్లు, అశోక్ చారి, మహేష్ తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**

**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో గురువారం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని చెక్కులను అందజేశారు. మొత్తం 631 మంది లబ్ధిదారులకు రూ.6 కోట్ల 31 లక్షల 73 వేల196 కోట్ల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కాకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాములు, కార్పొరేటర్లు, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.ధనుంజయ్, టి.ప్రేమ్‌గౌడ్, సరికొండ వెంకటేష్, కళ్లెం లక్ష్మారెడ్డి, ఖలీల్, యంజాలశేఖర్ నేత, మదన్ గౌడ్, ఎల్లప్ప, ప్రభాకర్‌రెడ్డి, పలుగుచెరువు మహేష్, వర్రీ లలిత్, జాన్‌పాల్, శ్రావణ్, శ్రీకాంత్‌ముదిరాజ్, రాధా, నహీంభాయ్, మతిన్, షాకత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిపిఎం గ్రామీణ సర్వేలను జయప్రదం చేయండి

**సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ప్రజల ఆర్థిక సామాజిక, విద్యా,వైద్య అంశాలపై నవంబర్13 నుండి 15 వరకు జరుగు గ్రామీణ సర్వేలకు ప్రజలు సహకరించి జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు.గురువారం మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో గ్రామీణ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సిపిఎం జిల్లా కమిటీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల యొక్క ఆర్థిక సామాజిక విద్యా వైద్యం వ్యవసాయం ఉపాధి లాంటి అనేక సమస్యలపై సర్వే నిర్వహించాలని పిలుపునిచ్చిందని గ్రామాల్లో అనేక మంది పేద ప్రజలకు నేటికీ సెంటు భూమిలేదని ప్రభుత్వ విద్య,వైద్యం, ఉపాధి సక్రమంగా అందడం లేదని అనేకమంది అరకొరక జీవితాలతో ఎలాంటి ఆదాయాలు లేక ప్రైవేటు అప్పుల్ని ఆశ్రయించి వాటికి వడ్డీలు చెల్లించలేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం 65 సంవత్సరాలు పూర్తయితేనే పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అనేకమంది 65 సంవత్సరాలు నిండకముందే చనిపోతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు, అనేకమంది యువత గ్రామాల్లో ఉపాధి లేక వృద్ధ తల్లిదండ్రులను గ్రామాల్లో వదిలి పట్టణాలకు వలసలు పోయి తమ బ్రతుకులు కొనసాగిస్తున్నారని



అన్నారు.ప్రభుత్వాలు ఎన్ని మారినా ప్రజల యొక్క ఆర్థిక సామాజిక స్థితి మారడం లేదన్నారు, గ్రామీణ వృత్తులు దెబ్బతిని వృత్తిదారులు, రైతులకు గిట్టుబాటు ధరలు లేక పంటలు నష్టపోయి అప్పుల్లో కూరుకుపోయి కూలీలుగా మారుతున్నారన్నారు, ఈ సమస్యలన్నిటిపై సిపిఎం సర్వే నిర్వహించి భవిష్యత్తు పోరాట కర్తవ్యాలను రూపొందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి మారబోయిన నరసింహ,సహాయ కార్యదర్శి వేముల నాగరాజు,సీనియర్ నాయకులు దొడ్డి బిక్షపతి,నాయకులు కొమ్మిడి సత్తిరెడ్డి, వడ్లకొండ శంకరయ్య మారబోయిన ముత్యాలు వడ్డేమాన్ రవి,దయ్యాల నరసింహ, మేకల జహంగీర్,వడ్డేమాన్ బాలయ్య, వరికుప్పల చిరంజీవి, అంజయ్య, దశరథ,ఈర్ల శోభ వడ్డేమాన్ లక్ష్మి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామీణ కుటుంబ సర్వే




**చౌటుప్పల్, నవంబర్ 13,క్రైమ్ మిర్రర్:** సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పిలుపులో భాగంగా చౌటుప్పల్ మండలం లోని చిన్న కొండూరు, మందోళ్ల గూడెం ,కుంట్ల గూడెం, పంతంగి ,గ్రామాల్లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి ,ఎండి పాషా ,గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్, ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో కుటుంబాల గ్రామీణ సర్వే కార్యక్రమంను నిర్వహించ చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలోని ప్రతి ఇంటికి సిపిఎం పార్టీ కార్యకర్తలు వెళ్లి కుటుంబంలో ఉన్న సమస్యలు, గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. చౌటుప్పల మండలంలో ఉన్న గ్రామాల్లో సమస్యలపై అధ్యయనం చేసి సమస్య పరిష్కారానికై పోరాటం నిర్వహిస్తామని నాయకులు తెలిపారు. గ్రామంలో సర్పంచ్ల కాలం ముగిసి సంవత్సరాలు గడవడం వల్ల గ్రామాల్లో సమస్యలపై అధికారులు అశ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్, చౌటుప్పల మండల నాయకులు చీర్క సంజీవరెడ్డి, చింతల సుదర్శన్, అంతటి అశోక్, చీర్కా అలీవేలు, కొండ శ్రీశైలం, బోయ యాదయ్య, చెరుకు లక్ష్మమ్మ,చీమకుర్తి శ్రీరాములు, చెరుకు రమేష్ ,తూర్పునూరు జంగయ్య, చెరుకు అడువయ్య, బక్క యాదయ్య, భాస్కర్, నల్ల సాయిలు, యాట ముత్యాలు, శ్రీకాంత్ శేఖర్ మదర్ , రత్నం శ్రీకాంత్, నేరడ మహేష్,నక్క లింగస్వామి,బోయ మధు, రొడ్డ యాదయ్య, సిద్ధగోని శ్రీరాములు, ఏం లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామదేవతల ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఉండాలి

**కోదాడ నవంబర్ 13 క్రైమ్ మిర్రర్ :** కోదాడ పట్టణ పరిధిలోని కట్ట కొమ్ముగూడెం రోడ్డులో గల మర్రిచెట్టు ముత్యాలమ్మ తల్లి గుడిలో అన్నపూర్ణ నగర్ కాలనీ మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామదేవతలను పూజిస్తే సకాలంలో పాడి పంటలు పండి ప్రజలు సుఖంగా ఉంటారని ఎలాంటి వైరస్లు సోకకుండా ఆరోగ్యంగా జీవిస్తారని పూర్వీకుల ఆచారాల ప్రకారం ఈరోజు కార్యక్రమం చేపట్టామని వారు తెలిపారు అనంతరం మర్రి చెట్టు ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి దూపదీప నైవేద్యాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ నగర్ కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు





# ఆర్థిక సహాయం అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన మర్రి గణేష్ నిరుపేద కుటుంబం వారి యొక్క తల్లి మర్రి ఐలమ్మ నిన్న రాత్రి మరణించడం జరిగింది.వారి యొక్క కుటుంబాన్ని యాదవ సంఘం అధ్యక్షులు కసర బోయిన లింగయ్య యాదవ్ పరామర్శించి10,000/పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య,మాజీ యాదవ్ సంఘం అధ్యక్షులు,అరూర్ సహకార బ్యాంకు డైరెక్టర్ ఆవుల స్వామి మాజీ వార్డు నెంబర్ ఇరటి అర్జున్ కసిరిబోయిన అంజయ్య మర్రి అంజయ్య పాక నరసింహ కసర బోయిన చిన్న నరసింహ జింకల సాలయ్య జింకల స్వామి జింకల మల్లేశం ఆవుల అంజయ్య యాట రమేష్ తదిత్తులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టం చేయాలి

**పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి**

**ధర్మ పోరాట దీక్షను ప్రారంభించిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** బీసీలకు విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలో42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ వలిగొండ మండల కేంద్రంలో గురువారం బీసీ సంఘం జిల్లా నాయకుడు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్షను చేపట్టారు.ఈ దీక్షా శిబిరానికి అఖిలపక్ష పార్టీలు,వివిధ కుల సంఘాల సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలన్నారు. రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. బీసీలకు న్యాయమైన డిమాండ్ 42 శాతం రాజకీయ,ఉద్యోగ భద్రత కు రిజర్వేషన్ల అమలుకై పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకలకిష్టయ్య,బి.ఎస్.పి జిల్లా ఉపాధ్యక్షులు గుండు కృష్ణ గౌడ్, మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్,టి యు జేఏసీ రాష్ట్ర నాయకులు గాజుల యాదగిరి,డి.ఎస్.పి జిల్లా నాయకులు రాకేష్,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్,గంధమల్ల శ్రీనివాస్,ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## యూనియన్ బ్యాంక్ ఖాతాదారులు భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

**కోదాడ బ్రాంచ్ మేనేజర్ నారాయణ నాయక్.**

**కోదాడ నవంబర్ 13 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో సేవింగ్స్ ఖాతా కలిగిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ బీమా పథకాలతో పాటు బ్యాంక్ తక్కువ ప్రీమియంతో అందించే భీమా ను సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ నారాయణ నాయక్ అన్నారు. గురువారం యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఖమ్మం క్రాస్ రోడ్ శాఖ లో ఖాతా కలిగి ఉన్న గుండు రవి ఇటీవల మరణించడంతో బ్యాంకు భీమా ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల చెక్కును నామిని అయిన భార్య గుండు శిరీష కు చెక్కును అందించి మాట్లాడారు. కేవలం 350 రూపాయలతో సంవత్సరానికి 2 లక్షల రూపాయల జీవిత బీమా పథకం అందుబాటులో ఉందని సేవింగ్స్ ఖాతా ఉన్న ఖాతాదారులు 10 లక్షల రూపాయల వరకు తక్కువ ప్రీమియంతో భీమాను పొందగలగవచ్చునని ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## కోదాడలో మద్రాస్ ఫిల్టర్ కాఫీ కేఫ్ ప్రారంభం.

**కోదాడ నవంబర్ 13 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ పట్టణంలో జాతీయ రహదారి బైపాస్ రోడ్డులో నూతనంగా మద్రాస్ ఫిల్టర్ కాఫీ కేఫ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. గురువారం కేఫ్ నిర్వాహకులు మాజీ ఎంపీటీసీ ఎండి. జాకీర్ షేక్. ఆరిఫ్ షేక్. అసిఫ్ లతో కలిసి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన, రుచికరమైన కాఫీని వినియోగదారులకు అందించి వారి మన్ననలు పొంది వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. అనంతరం కేఫ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, డాక్టర్ రామారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, అల్తాఫ్ హుస్సేన్, పైడిమరి సత్తిబాబు, ఒరుగంటి ప్రభాకర్, షేక్ షఫీ, కొండలరావు, బాబా తదితరులు పాల్గొన్నారు.




# చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలి, డ్రగ్స్ పై అవగాహన తప్పనిసరి.





**కోదాడ నవంబర్ 13 ( క్రైమ్ మిర్రర్ ):** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో లోటస్ స్కూల్ నందు యాంటి డ్రగ్స్ ఎవర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా %దీఖీ×% రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్ల ప్రేమానంద్ హాజరై మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల ప్రభావం నుంచి సమాజాన్ని దూరంగా ఉంచడం కోసం ప్రతి యువకుడి బాధ్యత తీసుకోవాలని విద్యార్థులతో పాటు తమ స్నేహితులను కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములు చేయాలని పిలుపునిచ్చారు. అలాగే సమాజంలో మద్యపానం, ధూమపానం, గంజాయికి "నో" చెప్పి ఆరోగ్యవంతమైన, చైతన్య మయమైన భారత నిర్మాణానికి తోడ్పడాలని వారు ఆకాంక్షించారు. అలాగే మాదకద్రవ్యాల వాడకం నేటి యువతలో వేగంగా పెరుగుతోందని, అది వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం మొత్తానికి ముప్పుగా మారుతోందని తెలిపారు. డ్రగ్స్, సిగరెట్, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉంటేనే మన ఆరోగ్యం, భవిష్యత్తు కాపాడబడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో.. లోటస్ స్కూల్ చైర్మెన్ నంద కిషోర్, కర్స్పండెంట్ బి రామారావు, ,డైరెక్టర్ శేఖర్ , టి.అంజయ్య ప్రిన్సిపాల్ డి సైదులు మరియు %దీఖీ×% కోదాడ నియోజకవర్గ ఉపాధ్యక్షులు హేమంత్ క్రిష్ణ, అంచ శివ చౌదరి,తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**పిట్లం క్రైమ్ మిర్రర్ :** పిట్లం మండల కేంద్రంలోని ప్రముఖ వ్యాపారవేత్త రామకృష్ణ కుమార్తె పెళ్లివేడుక గురువారం పిట్లం రాజరాజేశ్వర పంక్షన్ హాల్ లో జరిగింది. ఈ పెళ్లి వేడుకల్లో జుక్కల్ మాజీ శాసన సభ్యులు హన్మంత్ షిండే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పిట్లం మండల ఎంపిఓగా సాయన్న బాధ్యతల స్వీకరణ



**పిట్లం క్రైమ్ మిర్రర్ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల నూతన పంచాయతీ అధికారి(ఎంపీఓ) గా సాయన్న గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీఓ సాయన్న మాట్లాడుతూ.... అందరికీ అందుబాటులో ఉంటూ,ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఇంతకుముందు ఇక్కడ పిట్లం మండల ఎంపీఓ పనిచేసిన నాగరాజు మాచారెడ్డికి బదిలీపై వెళ్లారు. నూతనంగా ఎన్నికైన ఎంపీఓ సాయన్న గ్రూప్-2 నుంచి నియమితులయ్యారు.

## ఉద్యానవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్. నవంబర్ 13. క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 14వ వార్డు శ్రీ కంఠమహేశ్వర కాలనీలో హెచ్ యం డి ఏ నిధుల నుంచి 1.30 కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన ఉద్యానవనం నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని తన చేతుల మీదుగా భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఉద్యానవనం నిర్మాణం కోసం హెచ్ఎండిఏ నిధుల నుంచి 1.30 కోట్ల రూపాయలను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధులతో పార్కులో అన్ని ఏర్పాట్లు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ ఏఈ రంజిత్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజ్ గౌడ్, సుర్వి నర్సింహా గౌడ్, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## మానవత్వం చాటుకున్న కోదాడ డిపో ఉద్యోగులు:

**కోదాడ నవంబర్ 13 క్రైమ్ మిర్రర్ :** కోదాడ : ఇటీవల క్యాన్సర్ తో బాధపడుతూ అకాల మరణం చెందిన కండక్టర్ శోభారాణి గారి పిల్లల చదువులకు తమవంతుగా తోటి ఉద్యోగిని కొరకు కోదాడ డిపో ఉద్యోగులు అందరూ ఆర్థిక చేయూత అందించారు. అందరూ కలిసి 161200/- ఆమె కూతురి పేరు న పోస్ట్ ఆఫీస్ లో ఫిక్సడ్ డిపాజిట్ చేసి.. ఆ పాస్ బుక్ ను కోదాడ డిపో మేనేజర్ %దీ%. శ్రీనివాసరావు గారి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. దీనికి గాని కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ %జూ%. నాగశ్రీ గారు, సూపరిండెంట్ %జష్త్ర%. నాగిరెడ్డి గారు, హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్ గారు, సిబ్బంది,అంజలి, శ్రీదేవి, భవాని, జ్యోతి పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

**బిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలకు ఒక్కరేషన్ కార్డు ఇచ్చిన పాపానపోలేదు**

**టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**

**కూకట్ పల్లి, నవంబర్ 13 (క్రైమ్ మిర్రర్) :** పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోగల బేగంపేట డివిజన్ లో బాలాజీ ప్రశాంత్ మనోహర్ లా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని గురువారం బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఎగుర వేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తుందన్నారు. సిటీ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలకు ఒక్కరేషన్ కార్డు ఇచ్చిన పాపానపోలేదన్నారు. ప్రభుత్వం చేపట్టి ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద మొత్తంలో వారసత్వంగా వచ్చినా అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి వెనుకంజ లేనేలేదన్నారు. ఈ కార్యక్రమంలో జైపాల్, నర్సింగ్ రావు, విశాల్, జ్ఞానేశ్వర్ ,దయానంద్, పర్వేజ్ ,అలీ ,అరుణ్, బాలకృష్ణ, అడ్డు, నసీర్, అత్తర్, రమాదేవి, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి





**మాదకద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలి**

**బాలానగర్ సీఐ నర్సింహా రాజు**

**బాలానగర్, నవంబర్ 13 (క్రైమ్ మిర్రర్) :** సైబర్ నేరాలపై విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని బ్రైట్ కాన్సెప్ట్ హై స్కూల్ విద్యార్థులకు గురువారం పలు కీలక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సరితా రెడ్డి, స్కూల్ కరెస్పాండంట్ డా. వినోద్ జాదవ్, ఆఫీస్ ఇంచార్జ్ అయేషా బేగం, టీచర్స్ వికాస్, అంబికా, నాగార్జున, 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

**సైబర్ మోసాల పట్ల జాగ్రత్త:**

ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ దాదాపు 80% సైబర్ నేరాలు మొబైల్ ద్వారానే జరుగుతున్నాయని తెలిపారు. 'ఈజీ మనీ' అనేది మోసంగా గుర్తించాలని, అలాగే 'డిజిటల్ అరెస్టు' అనేది ఉండదని స్పష్టం చేశారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమ చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఈ సందర్భంగా సీఐ విద్యార్థులకు పలు ముఖ్య సూచనలు చేశారు. ఆన్‌లైన్‌లో అపరిచితులకు దూరంగా ఉండాలి, ఎవరైనా అపరిచితులు ఫోన్ చేసి బ్యాంకు లావాదేవీలు లేదా ఇతర వ్యక్తిగత వివరాలు అడిగితే చెప్పకూడదు. తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దు. బ్యాంకుకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా బ్యాంకుకు వెళ్లి సరిచూసుకోవాలి. బ్యాంకు అధికారులు ఎవరూ ఫోన్‌లో ఖాతా వివరాలు అడగరని ఆయన తెలియజేశారు.

**మాదకద్రవ్యాలు భవిష్యత్తును నాశనం చేస్తాయి:**

మాదకద్రవ్యాల (డ్రగ్స్) అలవాటుతో భవిష్యత్తు నాశనమవుతుందని సీఐ నర్సింహా రాజు హెచ్చరించారు. మాదకద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ అంధకారమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గొప్పవాళ్లను చేయాలని ఆశిస్తే, కొంతమంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా కలిసికట్టుగా పోరాటం చేయాలని కోరారు. డ్రగ్స్ సరఫరా చేసేవారిని అరికట్టడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, అటువంటి సమాచారం తెలిస్తే డయల్ 100 లేదా సమీపంలోని పోలీసులకు తెలియజేయాలని సీఐ సూచించారు.

## సూర్య స్లీప్ స్టోర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్.నవంబర్ 13. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రం కంతమహేశ్వర కాలనీలో పోలగోని వెంకటేష్ నూతనంగా ఏర్పాటు చేసిన సూర్య స్లీప్ స్టోర్ ను గురువారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొని వారి చేతులమీదగా ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత స్వశక్తితో ఎదగాలని అన్నారు. గృహ అవసరాలకు సంబందించిన బెడ్స్ హోల్ సెల్ ధరలకే 40 శాతం డిస్కౌంట్ తో లభించునని సూర్య స్లీప్ స్టోర్ ప్రారంభకులు పోలగోని వెంకటేష్ తెలిపారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్,మాజీ వార్డు కౌన్సిలర్ సందగళ్ల విజయ-సతీష్, మాజీ కౌన్సిలర్లు,బొంగు జంగయ్య, బత్తుల విప్లవ్ కుమార్, లగ్గాని వెంకటేష్, షేక్ జావిద్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి బీసీల ఆక్రోశ సభను విజయవంతం చేద్దాం

**బీసీఐఎఫ్ కో ఆర్డినేటర్ బొల్లంపల్లి ఆంజనేయులు పిలుపు**



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** కామారెడ్డిలో తలపెట్టిన బీసీల ఆక్రోశ సభకు బీసీ కులాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బీసీఐఎఫ్ రంగా రెడ్డి జిల్లా కో ఆర్డినేటర్ బొల్లంపల్లి ఆంజనేయులు పిలుపు నిచ్చారు. గురువారం ఆంజనేయులు మాట్లాడుతూ ఈ నెల 15న కామారెడ్డి జిల్లా కేంద్రం సత్య కన్వెన్షన్ హాల్ లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో తలపెట్టిన బీసీల అక్రోశ సభకు బీసీ సంఘాల, బీసీ కుల సంఘాల, బీసీ మేధావులు, యువకులు, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీల ఆక్రోశ సభకు ముఖ్య అతిథులుగా బీసీఐఎఫ్ చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, మాజీ జస్టిస్ ఈశ్వరయ్య, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసి చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీఐఎఫ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ చామకూర రాజు, తదితరులు పాల్గొననున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో స్థానిక సంస్థలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఉప వర్గీకరణతో అమలు చేస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. స్థానిక సంస్థలో 42 శాతం రిజర్వేషన్లతో పాటు దాదాపు 21 హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు రెండు ఏళ్ళు అవుతున్న ఏ ఒక్క హామీని అమలు చేసిన దాఖలాలు లేవని మండిపడ్డారు. బీసీ హక్కులను విస్మరించిన ఏ ఒక్క పార్టీని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు.

# గ్రామాలలో పేరుకపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించాలి

✦ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా

**భువనగిరి, నవంబర్ 13(క్రైమ్ మిర్రర్):** గత 20 నెలలుగా గ్రామాలలో సర్పంచ్, పాలకమండలి లేకపోవడంతో అనేక సమస్యలు పేరుకుపోయి వాటిని పరిష్కరించే నాధుడే లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము గ్రామాలు నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం తగిన నిధులు కేటాయించి పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం, చీమలకొండూరు గ్రామాలలో సిపిఎం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామపంచాయతీల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల పాలకమండలిలు లేకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు మాత్రం పరిష్కారము కావడం లేదని అన్నారు. గ్రామాలలో ప్రధానంగా మురికి కాలువలు, వీదిలైట్లు, రోడ్లు లాంటి మౌలిక వసతులు కూడా పరిష్కారం చేసే పరిస్థితుల్లో పంచాయతీ కార్యదర్శులు లేరని అన్నారు. కార్యదర్శులను సమస్యలు పరిష్కారం చేయమంటే డబ్బులు లేవని చెప్పడం తప్ప పనులు చేసే పరిస్థితులలో వారు లేరని తెలిపారు. ప్రభుత్వము అనేక వాగ్దానాలు ప్రజలకు ఇచ్చిన వాటిని అమలు చేసేకాడ విఫలమైందని విమర్శించారు. ఇంకా గ్రామాలలో ఇండ్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్స్ లాంటి సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం ఇస్తానన్న ఫ్రీ కరెంటు కూడా అందరికీ అందడం లేదని తెలిపారు. ఏ చిన్న సమస్య వచ్చినా గ్రామంలో ప్రజలు ఎవరికి చెప్పాలనో తెలియడం లేదని అన్నారు. ప్రత్యేక పరిపాలన అధికారులు మూడు నెలలైనా గ్రామాలను పర్యటించే పరిస్థితి



లేదని సమస్యలను తెలుసుకునే పరిస్థితి లేదని వాటిని పరిష్కరించే పరిస్థితి లేదని విమర్శించారు. ఇప్పటికైనా వెంటనే ఎన్నికలు నిర్వహించి తగిన నిధులు కేటాయించి గ్రామాల్లో పేరుకపోయినా మౌలిక సమస్యలను పరిష్కరించాలని నర్సింహ డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వే ఆధారంగా వచ్చిన సమస్యలపై రానున్న కాలంలో పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మాజీ మండల కార్యదర్శి డా" బొల్లెపల్లి కుమార్, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్ , కొండపురం యాదగిరి , అనాజిపురం శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్ , చీమల కొండూరు శాఖ కార్యదర్శి బోడ ఆంజనేయులు, ఆయా గ్రామాలకు సంబంధించిన పార్టీ సభ్యులు బొల్లెపల్లి స్వామి, వెంకటస్వామి, బొల్లెపల్లి పరమేష్ , గంగాదరి బాన్ ప్రకాష్, నోముల జ్యోతి, రాగుల కిష్టయ్య, రాగీరి మల్లయ్య, పల్లెర్ల లాలయ్య, ములుగు రాములు, ముత్తమ్మ, మాతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బిజెపి నాయకులు గురు ప్రసాద్ జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన కూకట్పల్లి
ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య

**కూకట్ పల్లి, నవంబర్ 13 (క్రైమ్ మిర్రర్):** మేడ్చల్ జిల్లా బీజేపీ స్వచ్ఛ భారత్ కన్వీనర్, కెపిహెచ్బి 114 డివిజన్ కన్వీనర్ గురు ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు కెపిహెచ్బిలోని సిబిసిఐడి బీఆర్ మెడోస్‌లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు హాజరై శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ ప్రజా సేవలో ఆయన చూపిస్తున్న చురుకుదనం,యువ కార్యకర్తలకు ప్రేరణగా నిలుస్తుందని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, స్థానికులు భారీ సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## బోరుబావిని ప్రారంభించిన ఎమ్మెల్యే

**చౌటుప్పల్. నవంబర్ 13. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పురపాలక కేంద్రం వలిగొండ రోడ్డులోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వాములు,భక్తుల సౌకర్యార్థం చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు విప్లవ్ కుమార్ తన సొంత నిధులతో వేయించిన బోరు బావిని గురువారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తన చేతుల మీదుగా ప్రారంభించారు. భక్తుల సౌకర్యం కోసం బోరుబావిని వేయించిన బత్తుల విప్లవకుమార్ గౌడ్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజ్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు సూర్య నరసింహ గౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

14 లక్షలు విలువైన సొత్తు స్వాధీనం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్సిఐ రోడ్డులోని శివాజీ చౌక్ వద్ద వాహనాల తనిఖీలు భాగంగా బాలాపూర్ పోలీసులు అనుమానాస్పదంగా కనిపించిన ముగ్గురిని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి 14లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది. బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ తెలిపిన వివరాలు ప్రకారం అర్సిఐ రోడ్ శివాజీ చౌక్ వద్ద వాహనాల తనిఖీలు భాగంగా విధులు నిర్వహిస్తున్న క్రమంలో ముగ్గురు వ్యక్తులు పల్సర్ బైక్ పై అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద నుండి 14లక్షల విలువైన 10 తులాల బంగారం, కేజీన్నర వెండి, నాలుగు సెల్ ఫోన్లు, ఒక పల్సర్ బైకు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, అదుపులోకి తీసుకున్న నిందితులు కర్ణాటక రాష్ట్రానికి చెందిన కిరణ్ పాటిల్ వయస్సు 25, రామ్ శెట్టి వత్సల్ వయస్సు 22, అశోక్ మదాన వయస్సు 27 వీరు బాలాపూర్ పోలీసులు పరిధిలోని సూర్య టౌన్షిప్ లో ఒక దొంగతనం, మేడిపల్లి పిఎస్ పరిధిలో మూడు కేసుల్లో, జవహర్



నగర్ పరిధిలో మూడు కేసుల్లో నిందితులుగా ఉన్నారని, నిందితులు ముగ్గురు పేరు మోసిన నేరస్థులని గతంలో నిందితుడు కిరణ్ పాటిల్ మేడిపల్లి పోలీస్ స్టేషన్, ఔరాద్ (కర్ణాటక) పరిధిలోని 3 ఆస్తి నేరాల కేసులలో జైలుకు వెళ్లాడని, రాంశెట్టి వత్సల్ గతంలో చందానగర్, మునిపల్లి (సంగారెడ్డి జిల్లా) పరిధిలోని 3 బైక్ దొంగతనం నేరాలలో జైలుకు వెళ్లాడని, నిందితులు దొంగతనాలు చేయడం ద్వారా సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో దొంగతనాలు చేయడం ప్రారంభించారని తెలిపారు.

## సమస్యల ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** దయల్ యువర్ కమీషనర్ కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అల్మాస్గూడ కోమటికుంట చెరువు పరిసర ప్రాంతాల్లో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది మార్నింగ్ వాకర్స్ మరియు స్థానికులను అడిగి అక్కడి సమస్యలను పరిశీలించి జెసిబి సాయంతో పిచ్చి మొక్కలను తొలగించి, నీరు నిల్వ ఉన్నచోట బ్లీచింగ్ మరియు ఆయిల్ బాల్స్ స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ



నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి చెరువు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ సిబ్బంది సహాయ సహకారాలతో తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా సమస్య చెప్పిన వెంటనే స్పందించిన కమిషనర్ సరస్వతి, మున్సిపల్ సిబ్బందికి అల్మాస్ గూడా ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రామీణ ప్రాంత క్రికెటర్లను ప్రోత్సహించడమే టీసీఏ ప్రధాన లక్ష్యం

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్) నవంబర్ 13:** తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ కు ముందస్తుగా ఐదు జోన్లలో ఒక్కో జోన్ నుంచి ఐదు జట్లను ఎంపిక చేసేందుకు ఈనెల 18వ తేదీ నుంచి ఆయా జోన్లలో ఓపెన్ సెలక్షన్స్ జరుగుతాయని టి సి ఏ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ వీరేష్ గౌడ్ తెలిపారు గురువారం ఖమ్మం లోని సీక్వెల్ రిసార్ట్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈస్ట్ జోన్ పరిధిలోకి వచ్చే ఖమ్మం భద్రాది కొత్తగూడెం సూర్యాపేట కోదాడ మహబూబాబాద్ వరంగల్ భూపాల్ పల్లి ములుగు పరకాల హనుమకొండ స్టేషన్ ఘన్పూర్ జిల్లాల నుండి ఆరు క్రికెట్ జట్లను సెలక్షన్ చేసి ఫైనల్ టోర్నమెంట్ కు పంపిస్తామన్నారు నవంబర్ 18 వ తేదీ నుంచి ఖమ్మం జిల్లా వేపకుంట్ల గ్రామంలోని ఎస్ ఎస్ క్రికెట్ గ్రౌండ్ లో ఉదయం 9 గంటల నుండి ఓపెన్ సెలక్షన్ నిర్వహిస్తామని వారు తెలిపారు క్రికెట్ పోటీల్లో సెలక్షన్ కు వచ్చే అభ్యర్థులు తమ డేటాఫ్ బర్త్ తో ఉన్న ఆధార్ కార్డు గాని పుట్టిన తేదీని ధ్రువీకరించే పాన్ కార్డు పదో తరగతి మెమో ఏదో ఒకటి తీసుకొని రావాలని డాక్టర్ ప్రదీప్ కుమార్ కోరారు తెలంగాణ గోల్డ్ కప్ కు సంబంధించి ఫైనల్ షెడ్యూల్లో నవంబర్ చివరి వారంలో విడుదల చేస్తామని డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు ఈస్ట్ వెస్ట్ నార్త్ సౌత్ సెంట్రల్ జోన్లు కలుపుకొని మొత్తం ఐదు జోన్ల నుంచి ఒక్కోజోన్ తరఫున ఆరు జట్లను ఎంపిక చేసి మొత్తం 30 జట్లతో కలిపి గోల్డ్ కప్ టోర్నమెంటుకు ఆడేలా ఎంపిక చేస్తున్నామన్నారు క్రికెట్ సెలక్షన్కు వచ్చేవారుక్రికెట్ సెలక్షన్కు వచ్చేవారు ఏమైనా సందేహాలు ఉంటే 9848882551, 7989134190 నంబర్లకు ఫోన్ చేసి ఎంట్రీలను నమోదు చేసుకోవాలని సూచించారు ఈస్ట్ జోన్ తరఫున ఖమ్మం జిల్లాలో జరిగే క్రికెట్ జట్టు ఎంపిక సంబంధించి ఆసక్తి ఉన్నవారు నేరుగా ఓపెన్ సెలక్షన్ లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

**నిర్వహిస్తున్నామని డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు.**

కానీ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ గతంలో దుర్వినియోగం పాల్పడి చేసిన తప్పులన్నీ కూడా రుజువై ఈరోజు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు అందరూ కూడా జైల్లో ఉన్నారని వారు తెలిపారు. హెచ్ సి ఏ చేసిన అవినీతి మనందరికీ తెలిసిందే అని అని తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఒక కొత్త ఫామ్ తీసుకుని నిజాయితీగా నిక్కచ్చిగా పనిచేద్దామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో ప్రతి జిల్లాలో క్రికెట్ ని అభివృద్ధి చేయాలనేది తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ లక్ష్యం అన్నారు. తెలంగాణ గోల్డ్ కప్ నవంబర్ ఆఖరివారం నుంచి డిసెంబర్ వరకు ఉంటుందన్నారు. ఖమ్మం జిల్లా క్రికెటర్లకు మొండి చేయి చూపిన హెచ్ సి ఏ గత 30, 35 సంవత్స రాలుగా జిల్లా క్రికెట్ దుస్థితి ఏంటి అనేది మనందరం కూడా చూసాము.. ఇందులో చాలామంది క్రికెట్ కోసం వాళ్ళ జీవితాల్ని కూడా త్యాగాలు చేసి అటు ఇటు గాని సిచువేషన్ లో ఉన్నారు... టాలెంట్ ని డెవలప్ చేయాలంటే వాళ్ళ టాలెంట్ బయటకు తీసుకురావాలని డా. ప్రదీప్ కుమార్ తెలిపారు. ఖమ్మం జిల్లా క్రికెట్ కి ఒక మంచి పేరు తీసుకురావాలి అనే ఒకే ఒక్క ఉద్దేశం తో కమిటీ ఫామ్ చేయడం జరిగింది. ఇంతకుముందు ఎప్పుడు లేని విధంగా ఈ సెలక్షన్స్ ఉండబోతోందని వారు తెలిపారు.

**హెచ్ సి ఏ అక్రమాల పుట్ట... నరాల నరేష్ మోహన్ నాయుడు**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ క్రికెటర్ల పాలిట చీడపురుగుల మారిందని ఎన్నో ఆశలతో క్రికెట్ కోసం త్యాగం చేసిన వారికి అన్యాయం చేసిందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు అన్నారు. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కు పోటీగా వచ్చినటువంటి వ్యవస్థ కాదు.. 1986 లోనే పాలవాయి గోవర్ధన్ రెడ్డి గారు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ స్థాపించడం జరిగిందని నరేష్ మోహన్ తెలిపారు. 2014లోనే బీసీసీ ఆమోదంతో ఇది ముందుకెళ్ళింది మీకు తెలిసి చేస్తున్నటువంటి అన్యాయాలు అక్రమాలు అరాచకాలు దృష్టిలో ఉంచుకొని తెలంగాణ గ్రామీణ క్రీడాభివృద్ధి కోసం ప్రతి జిల్లాలో కూడా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ తరపున కమిటీ వేసి ఆ కమిటీ ద్వారా సెలక్షన్ చేయాలని ఒక ఉద్దేశాన్ని ముందుకు తీసుకు వచ్చినట్టు తెలిపారు. ప్రతి సంవత్సరం వచ్చినటువంటి 30 లక్షల రూపాయల్లో సదుపాయాలు కాకుండా ఈ డబ్బులు దుర్వినియోగం చేసి ఎంతోమంది క్రీడాకారుల భవిష్యత్తుని నాశనం చేసిన ఘనత ఖమ్మం జిల్లా సెక్రటరీకి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రికెటర్ అసోసియేషన్ కోశాధికారి వీర్ల రవికుమార్ ఉపాధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు జాయింట్ సెక్రెటరీ వీడిఐ రాజీవ్ రాజ్ క్రికెటర్లు ఎండి ఇర్షాద్ రాజశేఖర్ వెంకట్ ఫణి ఖయ్యూం రాధిక, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సమస్యలు పరిష్కరించాలి



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 13(క్రైమ్ మిర్రర్):** చేనేత పరిశ్రమలు అభివృద్ధి చేయాలని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకుడు కర్నాటి మారయ్య ప్రభుత్వాన్ని కోరారు. తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కర్నాటి మారయ్య మాట్లాడుతూ చేనేత కార్మికులకు లక్ష లోపు బ్యాంకు రుణాలను మాఫీ చేస్తామని 14 నెలల క్రితం ప్రకటించి ప్రభుత్వం ఇప్పటికీ మాఫీ చేయలేదని ఉన్నారు చేనేత కార్మికులకు నేతన్న భరోసా పథకంలో మగ్గం వేసే వారికి ఏడాదికి రూ.18000, అనుబంధ కార్మికుడికి రూ.6000 చొప్పున బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని ప్రకటించి ఇప్పటికీ ఆ పథకాన్ని అమలు కాలేదని అన్నారు. నేతన్నకు భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. చేనేత సహకార సంఘాలు అప్పుల్లో కూరుకపోయినందున సంఘాల అప్పులన్నీ మాఫీ చేయాలని నూతనంగా క్యాష్ క్రెడిట్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. చేనేత సహకార సంఘాలకు 2018 లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా వాయిదా వేస్తూ వస్తున్నారని తెలిపారు. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి నూతన పాలకవర్గాలకు బాధ్యతలు అప్పగించాలని కోరారు. వ్యవసాయం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పించే చేనేత పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరారు. చేనేత పై జిఎస్టిని పూర్తిగా ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చేనేత కార్మికులు పగిడిమర్రి విష్ణు, గంజి వేణు, పొట్టబత్తిని రాజు, సంగిశెట్టి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



# జీడిపల్లిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :** రైతులు దళారులను నమ్మి మోసపోకుండా పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. గురువారం కల్వకుర్తి మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధర కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో రైతులు చాలా నష్టపోయారని వారికి కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్,మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి,కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మనీలా సంజీవ్ యాదవ్, డైరెక్టర్లు పాలెపు కొండలు, భీమ్లానాయక్,రమాకాంత్ రెడ్డి,వెంకటాపూర్,ఎల్లికట్ట మాజీ సర్పంచులు రాజవర్ధన్ రెడ్డి,రాకేష్ శర్మ,నాయకులు విజయభాస్కర్,శంకర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల ఆకస్మిక తనిఖీ చేసిన – జిల్లా అధికారి రమణి

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 13(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని ప్రభుత్వ గురుకుల జూనియర్ కళాశాల, తెలంగాణ మోడల్ స్కూల్, గిరిజన సంక్షేమ కళాశాల రెసిడెన్షియల్ , సర్వేల్ తెలంగాణ గురుకుల కళాశాలలను విద్యాశాఖ జిల్లా అధికారి రమణి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం కళాశాలలో విద్యార్థుల చదువుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచి, సిలబస్ పూర్తి చేసి స్టడీ అవర్ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మాతేశ్వరి,గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లింగస్వామి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దీప జోషి, తెలంగాణ రాష్ట్ర గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సతీష్, ఆయా కళాశాలల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

**-తంగడపల్లి జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయురాలు డి భార్గవి**

**చౌటుప్పల్.నవంబర్ 13. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం, తంగడపల్లి గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి భార్గవి తెలిపారు. ఈనెల 12వ తేదీ బుధవారం ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ పోటీలు ఇండోర్ స్టేడియం నల్గొండలో నిర్వహించారని దీనిలో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ సెలక్షన్ అండర్-14 విభాగంలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు జి.వైదేహి, ఎస్ రాజులు, ఎం రమ్య, ఎస్ బాలాజీ,యు సాయి చరణ్, అలాగే అండర్ -17 విభాగంలో ఏ సహన, ఎం మనస్విణి, ఎండి నేషిన్, కే కిరణ్, కే జయకుమార్, పి లోకేష్ లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు అండర్ -17 విభాగం ఖమ్మం జిల్లాలో, అండర్- 14 విభాగం పోటీలు మేడ్చల్,రంగారెడ్డి జిల్లాలో నిర్వహించబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు డి భార్గవి మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలిపారు.జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైన



టేబుల్ టెన్నిస్ క్రీడా విద్యార్థులను పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు డి భార్గవి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు , పాఠశాల సిబ్బంది అభినందించి రానున్న రాష్ట్ర స్థాయి పోటీలో గెలుపొందాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఏ లింగయ్యను ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

# గోదాంలో గోల్ మాల్...!



(మొదటి పేజీ తరువాయి)

మిల్లర్ తో చేతి వాటం ప్రదర్శించినట్లు తెలుస్తోంది.ఒక్క మాటలో చెప్పాలంటే.. ముడుపులకు అలవాటు పడి చోద్యం చూస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## గోదాంలో మిలర్స్ మాయ జాలం


జిల్లాలో సీఎంఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్) బియ్యం ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. రైస్ మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కావాలనే ఆలస్యం చేస్తున్నారు. పౌరసరఫరాల శాఖ ఇచ్చిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి బియ్యంగా ఇవ్వకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ అక్రమంగా ఆర్జిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైస్‌మిల్లుల నిర్వాహకులు సీఎంఆర్ కింద ఇచ్చిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి తిరిగి బియ్యం రూపంలో పౌరసరఫరాల శాఖకు నిర్ణీత గడువులోగా ఇవ్వాల్సి ఉంటుంది.కానీ కొందరు మిల్లర్లు నాణ్యమైన బియ్యాన్ని బ్లాక్‌లో విక్రయిస్తూ సర్కార్‌కే టోకరా వేస్తున్నారని, ఎలాంటి అనుమానం రాకుండా విడుతల వారీగా పౌరసరఫరాల శాఖకు నాసిరకం బియ్యాన్ని అందిస్తున్నారనే విమర్శలున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండడం విడ్డూరమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే గత మూడు రోజుల క్రితం వనపర్తి మండలానికి చెందిన సదరు మిల్లర్ నాసిరకం బియ్యాన్ని చిట్యాల గోదాం కు తరలించి గోదాం అధికారి సహాయంతో అక్కడ రహస్యంగా నిల్వ చేసినట్లు తెలిసింది. బియ్యం క్వాలిటిలో 36శాతం నూకలు వచ్చిన అక్కడి సిబ్బంది సహకారంతో నిల్వ చేసినట్లు తెలుస్తోంది.కానీ సంబంధిత అధికారి క్వాలిటి చెకింగ్ తనిఖీలో అసలు విషయం బయటకు వచ్చింది. దాదాపు 540బస్తాల నాసిరకం బియ్యం ఉన్నట్లు క్వాలిటి చెకింగ్



లో గుర్తించారు. ఉన్నతాధికారులకు పిర్యాదు చేయడంతో వారి తనిఖీల్లో అసలు విషయం బయటకు వచ్చింది.

## 36 శాతం నూకలు వచ్చిన గోదాంలో నిల్వ

వనపర్తి పరిధిలోని ఓ మిల్లర్ క్వాలిటి లేని బియ్యం చిట్యాల గోదాం లో (1ఏసికే) 540 బస్తాల బియ్యం గోదాం సిబ్బందితో కలిసి గోదాం నెట్ పై ఎవ్వరికి కనబడకుండా నిల్వ చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.అయితే గత మూడు రోజుల క్రితం ఓ టీఏ అధికారి వాటి క్వాలిటి పరిశీలించడంతో 36శాతం నూకలు వచ్చాయి. అయినప్పటికీ అక్కడి సిబ్బంది సహకారంతో నిల్వ చేయించారు.అందులో నూకలు, పురుగుల బియ్యం చూసి ఓ టీఏ అధికారి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. గురువారం జిల్లా ఉన్నతాధికారి, సివిల్ సప్లై అధికారులు తనిఖీలు చేపట్టడంతో అసలు విషయం బయట పడినట్లు తెలుస్తుంది. క్వాలిటి లేని బియ్యం గోదాం లో ఎలా నిల్వ చేస్తారని అక్కడ ఉన్న వారిని నిలదీసినట్లు తెలిసింది.దీనిపై సంబంధిత సివిల్ సప్లై శాఖ డీఎం. జగన్మోహన్ ను వివరణ కోరగా... చిట్యాల గోదాం ను సందర్శించడం జరిగింది. అక్కడ అన్ని మిల్లుల బియ్యం క్వాలిటీ గురించి రిపోర్ట్ ఇవ్వమని అడిగాం.. దీని గురించి సమాచారం రాలేదు.. విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటాం.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**చౌటుప్పల్.నవంబర్ 13: క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం ఎల్లగిరి క్రాస్ రోడ్ లోని రిక్కల నిర్మల నర్సిరెడ్డి ఫంక్షన్ హాల్ లో గురువారం కైతపురం గ్రామ మాజీ సర్పంచ్ గోపు సుధాకర్ అన్న కుమారుడి వివాహ మహోత్సవ కార్యక్రమం, ధర్మోజి గూడెం గ్రామ పరిధిలోని జయ కన్వెన్షన్ హాల్లో జరిగిన తూప్రాన్ పేట గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేశెట్టి జంగయ్య కుమారుడి వివాహ మహోత్సవం, వలిగొండ రోడ్డు లోని ఎస్ఎం రెడ్డి ఫంక్షన్ హాల్ లో చౌటుప్పల్ మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ నాయకుడు చింతకింది గణేష్ సోదరి వివాహ మహోత్సవం , అనంతరం వలిగొండ రోడ్డు లోని శుభం గార్డెన్ లో చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన అడ్వకేట్ జాల రమేష్ కూతురి వివాహ మహోత్సవ కార్యక్రమాలకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజ్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, మోగదాల రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్లో జరుగుతున్న రోడ్డు ప్యాచ్ వర్క్ లను పరిశీలిస్తున్న బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి (బాలాపూర్ క్రైమ్ మిర్రర్)